క్లుప్తంగా

సోదర భావంతో మెలగాలి



బుచ్చెంపేట గ్రామస్తులతో సమావేశమైన సీఐ అశోక్‌కుమార్

రాజాం సిటీ: గ్రామాల్లో ప్రజలంతా సోదర భావం, ప్రశాంత వాతావరణంతో మెలగాల ని రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ సూచిం చారు. ఇటీవల పట్టణ పరిధి బుచ్చెంపేట గ్రామంలో ఇరువర్గాల మధ్య కొట్లాట జరిగిం ది. ఈ నేపథ్యంలో ఆ ఇరువర్గాలు, గ్రామస్తుల తో శనివారం తన కార్యాలయంలో సమావేశ మయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ చిన్నచిన్నవిషయాలకు తగాదాలు పడవ ద్దని, ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని చెప్పారు. యువత చెడువ్యసనాలకు బానిసకాకుండా పెద్దలు నివారించాలని సూచించారు. అలాగే మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వొద్దని చెప్పారు. ఎస్‌ఐ వై.రవికిరణ్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులతో నిర్వాహకులు

రాజాం సిటీ: క్రీడల్లో రాణించే విద్యార్థుల భవిష్యత్ బంగారుమయమవుతుందని జీఎం ఆర్ వీఎఫ్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్ అన్నారు. స్థానిక డీఏవీ పాఠశాలలో క్లస్టర్ స్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, చెస్ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈపోటీలకు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశా ఖపట్నం జిల్లాలకు చెందిన ఏడు పాఠశాలల నుంచి 362 మంది విద్యార్థులు హాజర య్యారు. వీరిలో ఆయా క్రీడా విభాగాల్లో 150 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ విజయ్‌కు మార్ తెలిపారు. అనంతరం విజేతలను అభి నందిస్తూ వారికి పతకాలు అందించారు. సీఈఓ సుప్రియో భట్టాచార్య, పీడీలు అరు ణ్‌కుమార్, కేశవనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ



రొంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న హెచ్‌ఎం రాజు,ఉపాధ్యాయులు

రామభద్రపురం: మండలంలోని బూసాయవ లస,రొంపల్లి ఉన్నత పాఠశాలలకు దూరప్రాం తాల నుంచి వస్తున్న తల్లిదండ్రులు లేని ముగ్గు రేసి విద్యార్థినులకు అమెరికాకు చెందిన వీకే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్, క్రేజీబీ సర్వీసెస్ వారు సైకిళ్లు సమకూర్చా రు.వీటిని ఆ పాఠశాలల హెచ్‌ఎంలు టి.జేమ్స్,రాజు విద్యార్థినులకు శనివారం పంపిణీ చేశారు. వీకే ట్రస్ట్ వారికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న పీఆర్ డీఈ అప్పారావు

బొబ్బిలిరూరల్: గ్రామ సచివాలయాలకు ఇతర ప్రాంతాల నుంచి బదిలీపై వస్తున్న సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారు లను సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తిం చాలని మండల అధికారులు కోరారు. మండ లానికి బదిలీపై వచ్చిన సచివాలయ ఇంజినీ రింగ్ అసిస్టెంట్లతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవికుమార్, పం చాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు శనివారం సమావేశమయ్యా రు. ఈసందర్భం గా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, కాలువల పనులను పర్యవేక్షిస్తూ, త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అధికారులకు సిబ్బందికి మధ్య గ్యాప్ ఉండరాదని, విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు.పీఆర్ డీఈ వెంక టప్పారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఢిల్లీశ్వర రావు, జేఈ రాజశేఖర్,ఏఈ అప్పారావు, తదిత రులు పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ



కృష్ణాపురం సర్పంచ్ సింహాచ లానికి కంది విత్తనాలు అందజే స్తున్న ఏడీఏ శ్యామ్‌సుందర్

బొబ్బిలిరూరల్: జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం. శ్యామ్ సుందర్ శనివారం తన కార్యాలయంలో కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం గట్లపై కంది పం ట పండించేందుకు చిన్న,సన్నకారు రైతులను గుర్తించి వారికి మాత్రమే ఈ విత్తనాలను పం పిణీ చేస్తున్నామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవాకేంద్రాల్లో దరఖాస్తు చేసు కోవచ్చని, ప్రస్తుతం మండలానికి 250 కిలోల కంది విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసిం దని తెలిపారు.

మోసానికి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు

- ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకు నచ్చదు
- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు



బొబ్బిలి: ఇంటింటికీ వెళ్లి టీడీపీ కూటమి మోసాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: నమ్మకానికి, ఇచ్చిన మాట మీద నిలబడ డానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అయితే.. మోసానికి, వంచనకు నిలువెత్తు నిద ర్శనం సీఎం చంద్రబాబునాయుడు అని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్ప లనాయుడు విమర్శించారు. పట్టణంలోని ఆరో వార్డులో 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ', 'రీకాల్ చంద్ర బాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని శనివారం నిర్వ హించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లా డారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాద యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి నవర త్నాలు, ఇతర పథకాలతో మేనిఫెస్టోను తయారు చేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేశారని గుర్తు చేశారు. చెప్పిన మాట మీద నిలబడటమే కాకుండా అదనంగా మరికొన్ని సంక్షేమ కార్యక్ర మాలు, ప్రత్యేక అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఇది నిజమా కాదా అని ప్రజలను ప్రశ్నించారు. ఇంటింటా మహి ళలు, యువత మూకుమ్మడిగా ఔననీ, ఆ పథకాల న్నింటి వల్ల తాము లబ్ధిపొందామని చెప్పారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు అండ్ -కో ఇచ్చిన సూపర్ సిక్స్, ఇతర హామీలను గుర్తు చేసి, వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రజలను ఆరా తీశారు. ఏ హామీలూ అమలు కావడం లేదని ప్రజలు ముక్తకంఠంతో బదు లిచ్చారు. శంబంగి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అమలు చేసిన పథకాలను కొనసాగిస్తునే అదనంగా మరికొన్ని పథకాలు అమలు చేస్తామని చంద్ర బాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారని, కానీ ఏ ఒక్క పథకమూ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. చంద్రబాబు హయాంలోనే మద్యం స్కాం జరిగిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకు ఇష్టం ఉండదన్నా రు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేసి చెప్పిన తేద ప్రకారం పథకాలు అమలు చేశారని గుర్తుకు తెచ్చారు. చంద్రబాబు అండ్‌కో పథకాలను అమలు చేసేందుకు సలహాలివ్వండి లేదా రాష్ట్రాన్ని అమ్మే యాలని వ్యాఖ్యానిస్తున్నారన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఇంటి గోపాలరావు, ఎస్.వి. మురళీకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు,జిల్లా అనుబంధ విభాగాల కార్యదర్శి శంబంగి వేణుగోపాల నాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి తమ్మిరెడ్డి దామోదర రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలగాని రమాదే వి,వార్డు ఇన్‌చార్జి కోరాడ గణపతిరావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు పాల్గొ న్నారు.



మెంటాడ: ప్రజలకు చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇంటింటికీ బాబు మోసాలు

మెంటాడ: మండలంలోని జి.టి.పేట, గుర్ల, పిట్టాడ, చింతలవలస గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాయిపల్లి రామారావు ఆధ్వ ర్యంలో శనివారం' బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇం టింటికీ వెళ్లి ఎన్నికల హామీలు అమలు చేయకుం డా సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చొక్కాపు సన్యాసినాయుడు,ఈశ్వరరావు,సర్పంచ్ లు కాపరపు పైడపునాయుడు, కలిశెట్టి సూర్య నారాయణ, చొక్కాపు సన్యాసినాయుడు,లెంక రత్నాకర్‌నాయుడు, కనిమెరక త్రినాథ, సిరిశెట్టి నారాయణరావు,సతీష్ పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ'కి ప్రజాదరణ



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విక్రాంత్, రాజేష్

రేగిడి: వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని ఎమ్మెల్సీ పాల వలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్ చార్జి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. మండల కేంద్రం లో శనివారం నిర్వహించిన విలేక రుల సమావేశం లో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనుస రిస్తున్న విధివిధానాలకు ప్రజలు విసుగెత్తిపోతున్నా రన్నారు. సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే చేసేశామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెబుతుంటే ప్రజలు నవ్వు కుంటున్నారని అన్నారు. చంద్రబాబువి అన్నీ మాయమాటలని ప్రజలకు అర్థమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి రెడ్‌బుక్ రాజ్యాంగం అమ లు చేయ డంపై ఉన్న శ్రద్ధ హామీల అమలులో, పరిపాలనలో లేదన్నారు. ప్రజాసంక్షేమం, అభివృ ద్ధి ఒక్క జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు టం కాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

బొబ్బిలి: స్థానిక గొడవీధిలోని అభ్యుదయ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 8:30 గం టలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించను న్నట్టు పాఠశాల కరస్పాం డెంట్ మర్రాపు కూర్మినాయుడు, ప్రిన్సిపాల్ చింత శారద శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అం ధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో వివిధ కంటి సమస్యలు ఎదుర్కొంటున్న అన్ని వయసుల వారికి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని క్యాంపు సమన్వ యకర్త సీహెచ్ వెంకటరమణ తెలిపారు. వివ రాలకు 7287023743, 77023 58809 నం బర్లను సంప్రదించాలని సూచించారు.

మత్తుపదార్థాల జోలికి పోవద్దు

తెర్లాం: యువత, విద్యార్థులు మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై జీవితాలను పాడుచేసుకోవద్దని ఎస్‌ఐ సాగర్ బాబు సూచించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్‌తో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు,డిజిటల్ అరెస్ట్, ట్రాఫిక్ నిబంధనలు, తదితర అంశాలపై స్థానిక వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవ గాహన కల్పించారు.ఎస్‌ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడ దామని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యా ర్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరతంరం కష్టపడాలని సూచించా రు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను గుర్తించండి



వీఆర్‌ఓలకు దిశానిర్దేశం చేస్తున్న తహసీల్దార్ శ్రీను

బొబ్బిలిరూరల్: అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించాలని తహసీల్దార్ ఎం.శ్రీను వీఆర్‌ఓలను ఆదేశించారు.శ నివారం ఆయన తన కార్యాలయంలో వీఆర్‌ఓలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లా డుతూ ప్రభుత్వ భూములను గుర్తించడంతో పాటు,జగనన్న కాలనీల్లో మిగిలి ఉన్న ఇళ్ల స్థలాలను అర్హులకు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఆగస్టు 15 నాటికి భూముల కొత్త పాసుపుస్తకాలను రైతులకు అందిం చే ప్రక్రియ పూర్తి చేయాలని, కౌలురైతులకు సాగు హక్కు కార్డులు, అన్నదాత సుఖీభవ పథకానికి అర్హుల జాబితా ను రూపొందించాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్న వారికి క్రమబద్ధీక రణకు నవంబరు వరకు సమయం ఉందని, ఈలోగా అర్హుల వివరాలను సేకరించాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, స్టేషన్ నెంబర్ల మార్పుపై వీఆర్‌ఓలకు దిశా నిర్దేశం చేశా రు.డీటీ శివున్నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు



బాడంగి హైస్కూల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఇమ్రాన్, సిబ్బంది

బాడంగి: స్థానిక ఎస్సీ, బీసీ వసతి గృహాలు, హైస్కూల్ విద్యార్థులకు మండలంలోని వాడాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యా ధికారి ఎస్.ఇమ్రాన్, వైద్య సిబ్బంది శనివారం వివిధ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందు లు అందజేశారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, చేతుల శుభ్రతపై అవ గాహన కల్పించారు. వసతి గృహాల్లోని డార్మె టరీలు,వంటగదులు, మరుగుదొడ్లను పరిశీలించివార్డెన్‌లకు పలు సూచనలు చేశారు. వైద్య సిబ్బంది అప్పలమ్మ, జనార్దనరావు, గిరిజ, హెచ్‌ఎం సత్యనారాయణ,వార్డెన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి



అచ్యుతానందన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

రాజాం సిటీ: ఇటీవల మృతిచెందిన కేరళ మాజీ సీఎం, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు దిగ్గజం వి.ఎస్.అచ్యుతానందన్ ఆశయాలను కొన సాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని కార్మిక సంఘాల నాయకుడు సీహె చ్.రామ్మూర్తినా యుడు అన్నారు. రాజాంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అచ్యుతానందన్ సం తాప సభను శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భం గా ఆయన చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ ప్రజాపో రాటాలకే జీవితాన్ని అంకితం చేసి ప్రజలకోసం పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి అచ్యుతానందన్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు అంతా కృషి చేయాలని అన్నారు. కేరళరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపారని గుర్తు చేశారు. ప్రజాసం ఘాల నాయకులు కనకరాజు, సింహాచ లం, గురువులు, లక్ష్మి, గిరిబాబు, కృష్ణ, శ్రీనివాస రావు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి



జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆశ కార్యకర్తల సంఘ కార్యవర్గం

బొబ్బిలి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యా న్ని కాపాడుతున్న ఆశ కార్యకర్తలకు కనీసం వేతనం ఇవ్వాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆశ కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ బొబ్బిలి పట్టణంలో ఆగస్టు 17న ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈమహాసభల్లో ఆశ కార్యకర్తల ఇబ్బందులు, డిమాండ్లపై చర్చించి ప్రభుత్వంతో పోరాడేందుకు కార్యాచరణ రూపొం దిస్తామని చెప్పారు. ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా అనునిత్యం సేవలందించే ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదని, అలాగే డెత్, రిటై ర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడం లేదన్నారు. ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఆశ కార్యకర్తల సేవ లను వాడుకుంటోందే తప్ప ఎటువంటి ప్రయో జనాలను వారికి కల్పించడం లేదని విమర్శించారు. అనంతరం జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరిం చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పొట్నూరు శం కర రావు, ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎల్.శాంతమ్మ, ఎం.లక్ష్మి, పి.కృష్ణవేణి,కె. నాగర త్నం,పి.భార్గవి, సీఐటీయూ నాయకులు చెంచల క్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బొబ్బిలి: పట్టణంలోని కోటలో నియోజకవర్గానికి చెందిన పలువురు దరఖాస్తు దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బేబీ నాయన శనివారం పంపిణీ చేశారు. బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి, తెర్లాం మండ లాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అలాగే స్థానిక అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే బేబీ నాయన తనిఖీ చేశారు. సిబ్బందికి పలుసూచనలు చేశారు.

తాగునీటి శాంపిల్స్ సేకరణ

రాజాం: మండలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి చేతి బోర్ల నుంచి శాంపిల్స్ సేకరిస్తున్నామని ఎంపీడీఓ వి. శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని గుర వాం, సోపేరు, శ్యాంపురం తదితర గ్రామాల్లో శనివారం ఆయన పర్యటిం చారు.గ్రామాల్లో తాగునీటి బోరు బావుల నీటి నాణ్యత పరిశీలించారు. కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు తరలించారు. గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికం గా ఉంటాయని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఆయన వెంట ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

చెరువులను తలపిస్తున్న రోడ్లు..!



మల్లయ్యపేట వద్ద దమ్ముమడిని తలపిస్తున్న రహదారి

సంతకవిటి మండలంలోని మందరాడ నుంచి గోవిందపురం గ్రామానికి వెళ్లే రోడ్డు గోతులమయ మైంది. ఈమార్గంలో నిత్యం ప్రయాణాలు సాగించే గోవిందపురం, ముకుం దపురం, మోదుగులపేట, నారాయణరా జపురం తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లపై గుంతల్లో వర్షం నీరు చేర డంతో చెరువులను తలపిస్తున్నాయి. రామా రాయపురం వై జంక్షన్ నుంచి సంతకవిటి–చిత్తా రపురం ఆర్‌అండ్‌బీ రహదారిని కలిపే రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. సాయన్నగెడ్డ నుంచి వరద నీరు ఈ రహదారి పైనుంచే పారు తుండడంతో ప్రయాణికులు రాకపోకలు సాగిం చలేని పరిస్థితి నెలకొంది. – సంతకవిటి



గోవిందపురం రోడ్డులో ఏర్పడిన భారీగుంతల్లో చేరిన వరద నీరు

ఎరువుకోసం రైతుల పాట్లు



రాజాం పట్టణంలోని చీపురుపల్లి రోడ్డులో ఓ ఫెర్టిలైజర్ షాపు వద్ద ఎరువుల కోసం రైతులు శనివారం పడరానిపాట్లు పడ్డారు. నియోజకవ ర్గంలో అన్ని మండలాల్లో ప్రస్తుతం ఎరువుల కొరత ఉంది. కొన్ని రైతు సేవా కేంద్రాలకు ప్రభు త్వం ఇంతవరకూ ఒక్క యూరియా బస్తా ఇవ్వ లేదు. రాజాం పట్టణంలో ప్రైవేట్ దుకాణం వద్ద ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే రాజాంతో పాటు చుట్ట పక్క మండలాల రైతులు ఒక్కసారిగా గుమికూడారు. ఎరువులకోసం ఒకరిమీదకు మరొకరు ఎగబాకి కొనుగోలు చేశారు. వచ్చిన ఎరువులు తక్కువగా ఉండడంతో ఆ షాపు వద్ద కూడా కొంతమందికి ఎరువులు లభించలేదు. – రాజాం

పాఠశాల సందర్శన

రేగిడి: మండలంలోని అంబాడ ప్రాథమిక పాఠశా లను ఎంఈఓ ఎం.వి. ప్రసాదరావు శనివారం సం దర్శించారు. విద్యార్థుల హాజరు, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. వం ట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.విద్యా ర్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. ఆయన వెంట హెచ్‌ఎం మీసాల సత్యంనాయుడు ఉన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



వంగర: నీలయ్యవలస సర్పంచ్ రామారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, నాయకులు

వంగర: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న మండలంలోని నీలయ్యవలస గ్రామ సర్పంచ్ చింతగుంట రామారావు ను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శనివారం పరామర్శించారు. సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వేగంగా కోలుకోవా లని ఆకాంక్షించారు. అనం తరం మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన రౌతు రాముడమ్మ నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎం పీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ కరణం సుదర్శ నరావు, పార్టీ సోష ల్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు యలకల వాసు నాయుడు, నాయకురాలు కాంబోతుల భగవతి, గార శిమ్మినాయుడు, నల్ల కృష్ణ, తెంటు జోగినాయుడు ఉన్నారు.

రేగిడిలో...



రేగిడి: లక్ష్మునాయుడును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

రేగిడి: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శాసుబిల్లి లక్ష్మునాయుడు అనారోగ్యం తో బాధపడుతున్నారు.ఆయన్ని ఎమ్మెల్సీ పాలవ లస విక్రాంత్ శనివారం పరామర్శించారు. వైస్ ఎం పీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్ మోహనరావు, మామిడి జగన్నాథంనాయుడు, మామిడి వేణునాయుడు, నెల్లి పెంటన్నాయుడు, కింజరాపు సురేష్, కరణం శ్రీనివాసరావు, కెం బూరు వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శిం చిన వారిలో ఉన్నారు.

ఘనంగా కార్గిల్ దివస్



కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కొవ్వొత్తులు వెలిగించి కార్గిల్ అమరులకు నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

బొబ్బిలి: పట్టణంలోని ఎన్టీఆర్ జంక్షన్‌లో శనివారం సాయంత్రం కార్గిల్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు బీజేపీ నాయకులు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంట స్వామినాయుడు, నియోజకవర్గ కన్వీనర్ మరిశర్ల రామారావునాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల సూర్యనారాయణ, ముట్నూరు వేణుగోపాల్, చెలికాని కేశవ,ముగడ సాయి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని మాజీ సైనికుల సంఘ భవనం ఆవర ణలో సంఘం గౌరవ అధ్యక్షుడు మరడ రామినాయుడు, అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో కార్గిల్ అమర వీరులకు నివాళులర్పించారు. అలాగే ఎస్టీఓ పి.వి.పద్మనాభం స్థానిక టి.ఆర్. కాలనీలోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు జాతీయ జెండాలు, స్వీట్లు పంపిణీ చేసి వారిలోదేశభక్తిని పెంపొందించే ప్రసంగం చేశారు.